క్లుప్తంగా

పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారాన్ని అందిస్తున్న దృశ్యం

గుత్తి: గుత్తి ఆర్ఎస్ ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వరలక్ష్మి, కౌన్సిలర్ వరదరాజు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆర్ఎస్‌లో పద్మనాభయ్య ఫ్యాక్టరీ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రంలోని పిల్లలు, గర్భిణులు, బాలింతల రికార్డులను పరిశీలించారు.

ఘనంగా పూర్వాభాద్ర హోమం

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం పూర్వాభాద్ర హోమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన పూర్వాభాద్రను పురస్కరించుకుని ముందుగా ఆలయ యాగశాలలో స్వామి ఉత్సవ మూర్తికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలంకరణలో తీర్చిదిద్దారు. అనంతరం మన్యుసూక్తహోమాన్ని నిర్వహించి భక్తులకు స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

పుట్లూరు: గ్రామాల్లో రేషన్ పంపిణీ సక్రమంగా చేపట్టకపోతే చర్యలు తప్పవని తహసీల్దార్ మోహన్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఓలు, ఎండీయూ వాహనాల ఆపరేటర్లు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు రూరల్: పులగుట్టపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నేత పుండకూరి కురువ పాపాన ఆధ్వర్యంలో దాదాపు 20 కుటుంబాల వారు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. కరువ పాపన్నతోపాటు కురువ హరీష్, పులగుట్టపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నెట్టికంటయ్య, హనుమేష్, ఓబులేసు, శంకరయ్య, అనిల్ కుమార్, విజయ్‌బాబు, అనిల్, వన్నూరప్ప, రామాంజనేయులుకు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు ఎమ్మెల్యే వైవీఆర్‌ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కదిరప్ప, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, జయరామిరెడ్డి, పుండకూరి శివయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే మానవ మనుగడ

గుంతకల్లు: సైన్స్‌తోనే మానవ మనుగడ సాధ్యమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ సరోజినీ నాయుడు మున్సిపల్ గరల్స్ హైస్కూల్ జేవీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంద్రజాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేవీవీ నాయకుడు లక్ష్మీప్రసాద్‌యాదవ్ గాజు పెంకులపై నడవడం, నీళ్ల నుంచి మంటలు తెప్పించడం, శూన్యంలో విభూతి సృష్టించడం, గొంతులో కత్తి కుచ్చుకోవడం వంటి మ్యాజిక్‌లను చేసి చూపించారు. స్కూల్ హెచ్ఎం సాహిరాబాను, కానిస్టేబుల్ మణెమ్మ, ఉపాధ్యాయులు జ్యోతి, కే.మంజువాణి, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌గా టీజీ రెడ్డి

తాడిపత్రి: తాడిపత్రి సబ్ రిజిస్ట్రార్‌గా టీజీ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ బసవరాజు అనారోగ్యంతో దాదాపు 45 రోజుల పాటు సెలవులో వెళ్లిపోయారు. దీంతో ఉన్నతాధికారులు అనంతపురం ఆర్ఓ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న టీజీ రెడ్డిని ఇక్కడికి బదిలీ చేశారు.

విద్యార్థులకు నైపుణ్యాలు అవసరం



శిక్షణకు హాజరైన విద్యార్థులతో అధ్యాపకులు

బుక్కరాయసముద్రం: ఇంజినీరింగ్ విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యాలు ఎంతో అవసరమని ఏపీఎస్ఎస్‌డీసీ ట్రైనర్ గౌస్ పేర్కొన్నారు. బుధవారం రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ(అటానమస్) ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం బీటెక్ సెకండియర్ విద్యార్థులకు ఏపీఎస్ఎస్‌డీసీ బిల్డ్ బాక్స్‌తో గేమ్ డిజైన్స్‌పై స్కిల్ ఓరియెంటెడ్ కోర్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఎస్‌డీసీ ట్రైనర్ గౌస్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్యాలు ఉంటే మంచి కంపెనీల్లో ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. శిక్షణలో బిల్డ్ బాక్స్‌పై, కోడ్ ఉపయోగించకుండా సొంత గేమ్‌ను ఎలా నిర్మించుకోవాలో వివరించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి



తాడిపత్రి మండలం చిన్నపొలమడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



యల్లనూరు మండలం గడ్డంవారిపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచు



పామిడి అంబేడ్కర్ కాలనీ సచివాలయంలో సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న దృశ్యం



గుత్తి మండలం పి.ఎర్రగుడిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎంపీపీ విశాలాక్షి



యాడికి మండలం పుప్పాలలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేస్తున్న నాయకులు



గార్లదిన్నె-1 గ్రామ సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన నాయకులు

సాక్షి బృందం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం గుంతకల్లులోని 21 వవార్డు, గుత్తి మండలం పి.ఎర్రదొడ్డి, పామిడిలోని అంబేడ్కర్ కాలనీ, పుట్లూరు మండలం కందికాపుల, యల్లనూరు మండలం గడ్డంవారిపల్లి, తాడిపత్రి మండలం చిన్నపొలమడ, యాడికి మండలం పుప్పాల, పెద్దవడుగూరు మండలం విరుపాపురం,గుంతకల్లు మండలం దోనిముక్కల సచివాలయం, శింగనమల మండలం ఆకులేడు సచివాలయం, గార్లదిన్నెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామ సచివాలయాల్లో ప్రజాప్రతినిధులు సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాలను ఎగురవేసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల అమలును వివరించారు.

జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందాం



గుత్తి 6వ వార్డులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

• ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి

గుత్తి: రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కోసం వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా చేసుకుందామని ఎమ్మెల్యే వై. వెంకటరామరామి రెడ్డి ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గుత్తి ఆర్ఎస్‌లోని 5,6 వ వార్డుల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యేతోపాటు గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతి రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డికి ప్రజలు , కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పూల మాలలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, మార్కెట్ యార్డు చైర్మన్ సునీలా యాదవ్, పట్టణ కన్వీనర్ పీరా, వైస్ చైర్ పర్సన్‌లు పద్మలత రెడ్డి, వరలక్ష్మి, మాజీ జడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, కౌన్సిలర్లు ఖాజా ఖాన్, రాజేశ్వరి, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నిర్మలారెడ్డి, రామసుబ్బారెడ్డి, కెవిఎం రంగనాయకులు, జిల్లా మైనార్టీ నాయకులు జీఎం బాషా, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డితో ఇంటింటికీ తిరిగి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు నాలుగున్నరేళ్లలో అందిన లబ్ధిని వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జ్‌లు సుధాకర్, సన్నీ, ప్రియాంక, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు భీమలింగ, సీవీ రంగారెడ్డి, భీమలింగ, ,హరినాథ్‌రెడ్డి తాజ్, మురళి ఆచారి, రమేష్ రెడ్డి,అంగడి వలి, కౌన్సిలర్లు వరదరాజులు, ఫరూక్, వెంకట సుబ్బయ్య, కేవీ రమణ, నరేష్,వెల్డింగ్ రవూఫ్, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

కుల గణన సర్వే పక్కాగా చేపట్టండి



మాట్లాడుతున్న కమిషనర్ మల్లికార్జున

గుంతకల్లుటౌన్: కుల గణన సర్వే పక్కా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదన్ పేర్కొన్నారు. బుధవారం కౌన్సిల్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో కులగణన ఏ విధంగా చేయాలో వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. వారు మాట్లాడుతూ పట్టణంలో ఈ నెల 27వ తేదీ నుండి వార్డు కార్యదర్శులు, వాలంటీర్ల ఆధ్వర్యంలో కులగణన సర్వే చేపడతామన్నారు. అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఆర్ఓ నాసిర్‌హుసేన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అబ్దుల్‌సత్తార్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీ పాల్గొన్నారు.

గార్లదిన్నె: ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం కులగణనపై పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి అధికారులు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌డీఓ ఓబుళమ్మ ఎలా చేయాలో వివరించారు. తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ విజయ భాస్కర్, సూపరింటెండెంట్ బాబా పక్రుద్దీన్ పాల్గొన్నారు.


పామిడి: తహసీల్దార్ కార్యాలయ సభా భవనంలో బుధవారం కులగణన సర్వేపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ఆర్‌వీ సునితబాయి కులగణన సర్వేపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో కుల గణన సర్వే సమావేశం జరిగింది. సర్వేపై ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఎంఈఓ రవినాయక్, ఏఎస్‌డబ్ల్యూఓ రాధిక అవగాహన కల్పించారు.

శింగనమల: కులగణన సర్వే పక్కాగా చేపట్టాలని ఎంపీడీఓ నిర్మలాకుమారి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో కులగణన సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఏఎస్ఓ, ఈఓఆర్‌డీ పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: ఈనెల 27 నుంచి నిర్వహించే కుల గణన సర్వేను పక్కాగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ జి.రవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమగ్ర కుల ఆధారిత డేటా సర్వేపై సచివాలయ కార్యదర్శులకు, వార్డు వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రజకులకు బోరు ఏర్పాటు



ధోబీఘాట్ కోసం బోరు తవ్వుతున్న దృశ్యం

గార్లదిన్నె: కమలాపురం పంచాయతీలో రజకులకు ధోబీ ఘాట్‌కు నీటి సౌకర్యార్థం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ఉచితంగా బోరు వేయించారు. ఇటీవల సమస్యను రజకులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే దంపతులు రెవెన్యూ అధికారులతో మాట్లాడి గ్రామంలో ధోబీఘాట్‌కు ఎకరా భూమి కేటాయించడంతోపాటు బుధవారం సొంత డబ్బుతో బోరు వేయించారు. బోరులో నీరు పడటంతో రజకులు సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, నారాయణ మూర్తి, రజక సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు వెంకటేష్ , రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న పీరానాయక్

గుంతకల్లుటౌన్: ప్రగతి మైత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాణాంతక ఎయిడ్స్ వ్యాధిపై నిరక్షరాస్యులకు అవగాహన కల్పించాలని ఏరియా ఆస్పత్రి ఎస్‌టీఐ కౌన్సిలర్ పీరానాయక్ తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్, ప్రగతి మైత్రి ప్రాజెక్టు మేనేజర్ రమేష్, ఎంఈఓ రాధ, నజుమున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, హ్యాండ్స్ ఆధ్వర్యంలో బుధవారం ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఎయిడ్స్ మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ ఎయిడ్స్ కౌన్సిలర్ వెంకటేష్, హ్యాండ్స్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు.

పెద్దవడుగూరు : స్థానిక కేజీబీవీలో బుధవారం హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఎయిడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను హ్యాండ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ తెలియజేశారు.

27న పూలే విగ్రహావిష్కరణ



పూలే విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, పైలా నర్సింహయ్య

తాడిపత్రి అర్బన్: దినసరి కూరగాయల మార్కెట్ సమీపంలో ఈనెల 27న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ తలపెట్టినట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, చింతల వెంకటరమణస్వామి ఆలయ చైర్మన్ వేలూరి మురళీప్రసాద్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, బ్రహ్మానందరెడ్డి తదితరులు ఉన్నారు.

బస్సు యాత్ర బహిరంగ సభ స్థలం పరిశీలన

సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా ఈనెల 27న పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద నిర్వహించబోయే బహిరంగ సభ స్థలాన్ని బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై నాయకులతో ఆరా తీశారు. బహిరంగ సభకు తరలివచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. నాయకులు లక్ష్మీరంగయ్య, సూర్యప్రభాకర్‌బాబు తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాలు చూపించాలని వినతి



ఆర్డీఓ వెంకటేష్‌ను సమస్యను తెలియజేస్తున్న నాయకులు

తాడిపత్రి: గన్నెవారిపల్లి పంచాయతీలోని పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను చూపించాలని బుధవారం ఆర్డీఓ వెంకటేష్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద నాయకులు ఆర్డీఓను కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటోనగర్ సమీపంలో ఇంటి స్థలాలను కేటాయించిందని, ముళ్ల కంపలు పెరిగి లబ్ధిదారులు స్థలాలు ఎక్కడున్నాయో తెలియడం లేదన్నారు. ముళ్ల కంపలు తొలగించి లబ్ధిదారులకు స్థలం చూపితే ఇళ్లు నిర్మించుకునేందు సిద్ధంగా ఉన్నారన్నారు. స్పందించిన ఆర్డీఓ సమస్య పరిష్కరించాలని తహసీల్దార్ అలెగ్జాండర్‌కు సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రదీప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

వీఆర్ఏ మృతి

యల్లనూరు: బొప్పేపల్లి వీఆర్ఏ తలారి ఆంజనేయులు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. తహసీల్దారు సుమతి బుధవారం వీఆర్ఏ కుటుంబీకులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ.25 వేలు నగదును అందించారు.

వైఎస్సార్ కంటి వెలుగు పేదలకు వరం

యాడికి: వైఎస్సార్ కంటి వెలుగు పేదలకు వరం లాంటిదని కంటి వైద్య నిపుణుడు మధుసూదన్‌రాజు అన్నారు. బుధవారం ఓబుళాపురం ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి నలుగురికి కళ్లద్దాలు అందజేశారు. హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఎం సంకల్పయాత్రపై అవగాహన

పామిడి: ఎంపీడీఓ సభాభవనంలో పీఎం సంకల్పయాత్రపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్డీ బీవీ శశికళ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే యాత్ర ఉద్దేశమన్నారు. జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చింతలాయపల్లెలో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

యాడికి: చింతలాయపల్లె గ్రామంలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. యాడికి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీరాం కుమార్ నడవలేని, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వృద్ధుల ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో 104 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

యాడికి : తాడిపత్రి మండలం ఇగుడూరుకు చెందిన లక్ష్మీనారాయణ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా బుధవారం పట్టుకున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. లక్ష్మి నారాయణపై కేసు నమోదు చేసుకొని ఇసుక ట్రాక్టర్‌ను మైన్స్, జియాలజీ అధికారులకు అప్పగించామన్నారు.

కంటి మెగా వైద్య శిబిరం

పామిడి: స్థానిక షాదీఖానాలో బుధవారం పామిడి లయన్స్‌క్లబ్, బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్య నిపుణురాలు ప్రియ 250 మందికి పరీక్షలు నిర్వహించారు. అందులో 92 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. పామిడి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతి నాయుడు, అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు పీసీ జయరాంరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రోషన్‌జమీర్, శివప్రసాద్, డైరెక్టర్లు రఘువీర్, సుహాస్, గంగశేఖర్, సురేష్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

గుంతకల్లు: ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని శ్రీ శంకరనందగిరి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ కేసీ హరి పిలుపునిచ్చారు. బుధవారం కళాశాలలో రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం పట్టణంలోని పలు కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోపాల్, రిటైర్డు ప్రిన్సిపాల్ ఆర్‌కే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

గార్లదిన్నె: విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని డీఎల్‌డీఓ ఓబులమ్మ పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీరావు అనే మహిళ తమ మామ, అత్త హనుమంతరావు,గౌరమ్మ జ్ఞాపకార్థం రూ.65 లక్షలతో నిర్మించిన భోజనశాలను బుధవారం డీఎల్‌డీఓ ప్రారంభించారు. భోజనశాల ఏర్పాటు సంతోషకరమన్నారు. ఎంఈఓ చంద్రనాయక్, ఎంపీడీఓ విజయ భాస్కర్, రేణుకమ్మ, హెచ్ఎంలు సుంకన్న, సుధ, పాఠశాల చైర్‌పర్సన్ సుజాత, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

జింక మృతి

యాడికి: మోడల్ స్కూల్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొని జింక మృతి చెందింది. వివరాలు.. మోడల్ స్కూల్ సమీపంలో గుత్తి తాడిపత్రి రహదారిని దాటుతున్న జింకను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎఫ్‌బీఓ రామాంజనేయులు, యాడికి పశువైద్యాధికారి సుబ్బారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని జింకకు పోస్టుమార్టం నిర్వహించారు.

అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



రామాంజనేయులు (ఫైల్)

గుంతకల్లు రూరల్: గుర్రబ్బాడు గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు (46) అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందాడు. హైబీపీ కారణంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వైవీఆర్ వెంటనే గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాగా మృతుడు రామాంజనేయులుకు భార్య మహాలక్ష్మి, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

యల్లనూరు: ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ షబ్బీర్‌బాషా సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది సమావేశం జరిగింది. ఏపీఓ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న కూలీలందరికీ పనులు కల్పించాలన్నారు. ఈసీ బబ్లు, టీఏలు ప్రతాప్, శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



బాధితురాలు లక్ష్మీదేవికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: భర్తను పోగొట్టుకొని, కుటుంబ పోషణ భారమై పుట్టెడు కష్టాలను అనుభవిస్తున్న లక్ష్మీదేవి అనే మహిళకు బుధవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. మైనాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత హరిజన బొంపల్లి వీరన్న రెండేళ్ల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. ఇటీవల గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వీరన్న ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించాడు.ఈ మేరకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలికి ఎమ్మెల్యే చెక్కు అందజేశారు. ఓబుళాపురం సర్పంచ్ రమేష్‌రెడ్డి, నాయకులు తిమ్మప్ప, మైనాపురం వెంకటేష్, రామాంజనేయులు, సచివాలయం కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, హరిజన రంగన్న పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

యాడికి: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 27న తాడిపత్రిలో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రపై చర్చిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఏటీఎం చోరీకి విఫలయత్నం



ధ్వంసమైన ఏటీఎం

తాడిపత్రి అర్బన్: ఏటీఎం చోరీకి విఫలయత్నమైన యువకుడు చివరికి పోలీసులకు చిక్కాడు. వివరాలు.. పట్టణంలోని మెయిన్‌బజార్‌లోని యూనియన్ బ్యాంకు చెందిన ఏటీఎం కేంద్రంలోకి మంగళవారం అర్ధరాత్రి ఓ దుండగుడు చొరబడ్డాడు. ఏటీఎం మిషన్‌లో నగదు అపహరించేందుకు విఫలయత్నం చేశాడు. బుధవారం ఉదయం యూనియన్ బ్యాంకు అధికారులు గమనించి అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ రంగప్రవేశం చేసి గంటల వ్యవధిలోని సీసీఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. గుత్తికి చెందిన వినయ్ అనే యువకుడు చోరీ యత్నానికి పాల్పడినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.